**Singers:** Shreya Ghoshal,Sonu Nigam **Music Director:** Manisharma

---

బహుశా ఓ చంచలా...ఎగిరే రాయంచలా...తగిలేలే మంచులా... చూపులో చూపుగా...

ఐనా కావచ్చులే ఒకటైపోవచ్చులే ఇలపై ఆకాశమే ఇకపై వాలొచ్చులే ఏ దూరమైనా చేరువై || బహుశా ||

కనుపాపల్లో నిదురించీ కలదాటింది తొలిప్రేమ తొలిచూపుల్లో చిగురించీ మనసిమ్మంది మన ప్రేమ

కలగన్నాను కవినైనాను నిను చూసి నిను చూశాకే నిజమైనాను తెర తీసీ

బహుశా ఈ ఆమనీ పిలిచిందా రమ్మనీ..ఒకటైతే కమ్మనీ.. పల్లవే పాటగా..

అలలై రేగే అనురాగం అడిగిందేమో ఒడిచాటు ఎపుడో ఏదో అనుబంధం తెలిసిందేమో ఒకమాటు

మధుమాసాలే మన కోసాలై ఇటు రానీ..మన ప్రాణాలే శతమానాలై జత కానీ..

తొలిగా చూశానులే చెలిగా మారానులే కలలే కన్నానులే కలిసే వున్నానులే నా నీవులోనే నేనుగా

|| బహుశా ||

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy